నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 22, ఆగష్టు, 2025 | పేజీలు: 04



2 లో..

## వృద్ధులను గౌరవించు కోవాలి

ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ధరావత్ విమల





ఎర్రబెల్లి..

# ఆటలు ఇక సాగవు

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి**

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 21**

కొడకండ్ల మండల రాజకీయాల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి వ్యూహాలు మరోసారి విఫలమయ్యాయి. పార్టీ మారుద్దామని అనుకున్న స్థానిక నాయకులు చివరకు కాంగ్రెస్ పక్షానే నిలబడి, గురువారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి. మర్యాదపూర్వకంగా కలసి తమ మద్దతు ప్రకటించారు..

**కొడకండ్ల ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు..**

ప్రజలతో కలిసి ఉంటూ, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకత్వం కావాలనే ఆలోచనతో స్థానిక నాయకులు కాంగ్రెస్ వైపు నిర్ణయాత్మకంగా అడుగులు వేశారు.

ఇక మరోవైపు, ఎర్రబెల్లి వర్గం పెద్ద ఎత్తున వలసలు జరుగుతున్నాయని ప్రచారం చేస్తూనే ఉంది. అయితే గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారు ఎంపీ ఎన్నికల ముందు వచ్చిన బిఆర్ఎస్ నాయకులే. చేరింది కేవలం 10 మంది మాత్రమే అయినప్పటికీ, ప్రచారంలో మాత్రం 500 మంది చేరారని చెబుతున్నారు. ఈ తేడా స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది..



**తాసిల్దార్ కార్యాలయం చాపల మార్కెట్ కన్నా**

# దరిద్రంగా ఉంది

- నిత్యం 12 గంటల తరవాతే కార్యాలయానికి అధికారులు రాక.....
- ఎమ్మార్వో నువ్వు కాదు.. కంప్యూటర్ ఆపరేటర్...
- 13 సంవత్సరాల నుండి ఎమ్మార్వో కార్యాలయం కంప్యూటర్ ఆపరేటర్ చేతుల్లో....
- తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవు...
- తీవ్రస్థాయిలో ఎమ్మార్వో.. డిటి అధికారులపై అగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే...

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 21:**

తహసిల్దార్ కార్యాలయం ఒక చాపల మార్కెట్ కంటే దరిద్రంగా ఉందని, తక్షణమే కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు తీరు మార్చుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అధికారులపై తీవ్ర స్థాయిలో అగ్రహం వ్యక్తం చేశారు. గురువారం అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో



2 లో



## ప్రజల పక్షాన నిలబడే ఏకైక పార్టీ

# కాంగ్రెస్

- సీనియర్, జూనియర్ తేడా లేకుండా సమన్వయంతో పార్టీకి పనిచేయాలి...
- కాంగ్రెస్ పార్టీలో యువతకు అధిక ప్రాధాన్యత...
- బీఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు 80 మంది కాంగ్రెస్లో చేరిక...
- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి...
- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ....



2 లో

# తాసిల్దార్ కార్యాలయం చాపల మార్కెట్ కన్నా దరిద్రంగా ఉంది

(మొదటి పేజీ తరువాయి..)

ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆకస్మిక%శీ%గా తనిఖీ నిర్వహించారు. ముందుగా కార్యాలయంలో ఎవరెవరు విధులకు హాజరయ్యారు అని తిరుగుతూ క్షుణ్ణంగా తెలుసుకున్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఛాంబర్ లోకి ఎమ్మెల్యే వెళ్లడం జరిగింది. తాసిల్దార్ రాకపోవడంపై తీవ్రస్థాయిలో సంబంధిత అధికారులతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఆర్డీవో కు ఫోన్ ద్వారా లింగాల తాసిల్దార్ కార్యాలయం పనితీరుపై వివరంగా ఎమ్మెల్యే చెప్పడం జరిగింది. ఇంత జరుగుతున్న జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు లింగాల తాసిల్దార్ కార్యాలయంపై కన్నెత్తి చూడకపోవడంపై ఇది సరైన పద్ధతి కాదన్నారు. తాసిల్దార్ కార్యాలయానికి వివిధ గ్రామాల నుండి ప్రజలు తమ అవసరాల నిమిత్తం కొరకు వస్తే సంబంధిత అధికారులు సమయపాలన పాటించకుండా మధ్యాహ్నం 12 తర్వాత వచ్చి మూడున్నర గంటలకు తిరిగి వెళ్తున్నారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మార్వో కార్యాలయంను చాపల మార్కెట్ కంటే అధ్వానంగా చేస్తున్నారన్నారు. ఎమ్మార్వో ఏమైనా సెలవు పెట్టారా అని డిటి కృష్ణాజీ అడగగా నిర్లక్ష్యపు సమాధానం చెప్పడంతో ఆయనపై తీవ్రస్థాయిలో ఘాటుగా మందలించాడు. ఎమ్మార్వో కార్యాలయానికి సమయపాలన పాటించకుండా వస్తున్నారని ఇట్టి విషయంపై నేను మూడు నెలలుగా అబ్జర్వేషన్ చేస్తున్నానని అధికారులతో తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని శాఖల కార్యాలయలపై ఇక ముందు ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. విధుల పట్ల అలసత్వం చేస్తే ఎంతటి వారిపైన అయినా కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఓ వ్యక్తి 13 సంవత్సరాల నుండి కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తుండడం పట్ల ఎమ్మార్వో కూడా ఆపరేటర్ చెప్పినట్లుగానే వ్యవహరిస్తుండడంపై ఎమ్మెల్యే సిబ్బంది, అధికారులపై ధ్వజమెత్తారు. ఆపరేటర్ పనిచేస్తూ ప్రజాప్రతినిధిగా వ్యవహరిస్తూ తమ ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్టుగా కార్యాలయంలో కూడా కంప్యూటర్ ఆపరేటర్ కు వత్తాసు పలకడంపై అంతర్యం ఏమిటని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెవెన్యూ శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. తక్షణమే స్పందించిన మంత్రి ఉన్నతాధికారులు విధులకు ఆలస్యంగా వచ్చిన అధికారులపై తప్పక చర్యలు ఉంటాయని తెలిపారన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించడం జరిగింది. తమ ఇష్టం వచ్చినట్లు అనాధికారికంగా విధులకు గౌరాజరైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన నిలబడే ఏకైక పార్టీ కాంగ్రెస్

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 21:**

ప్రజల పక్షాన నిలబడుతూ ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయంగా ముందుకు నడుస్తున్న పార్టీకి సీనియర్స్ జూనియర్స్ అని తేడా లేకుండా పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కృష్ణ అన్నారు. గురువారం అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల కేంద్రంలోని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రంగినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సమక్షంలో గురువారం బీఆర్ఎస్, బిజెపి నాయకులు దాదాపు 80 మందికి పైగా పార్టీకి రాజీనామా చేసి వారి సమక్షంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీలోకి వచ్చిన వారికి సాధారణంగా ఆహ్వానించి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ.... స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీకి వెన్నుముక లాంటి వారిని, పార్టీ ఎదుగుదలకు కార్యకర్తల కృషి చాలా గొప్పది అన్నారు. భారతదేశంలో అతి పెద్ద జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ ను సంస్థాగతంగా బలోపేతం చేస్తూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను మద్దతుదారులను గెలిపించి కాంగ్రెస్ సత్తా చాటాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ప్రజల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాల, ఫలాలు అట్టడుగున ఉన్న బడుగు బలహీన వర్గాల చెంతకు చేర్చే విధంగా ప్రతి ఒక్క నాయకులు కృషి చేయాలి అన్నారు. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పని చేస్తూ పార్టీని బూత్ స్థాయిలో పటిష్ట పరచాలన్నారు. నిత్యం ప్రజలకు అండగా నిలుస్తూ ప్రజల సమస్యలపై ఉద్యమిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించేయంగా పనిచేయాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సిద్ధాంతాలను, లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అంకితభావంతో పనిచేసే వారికి పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కడుతున్న ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో యువత విస్తృతమైన ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్యవంతులను చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు గురించి అట్టడుగు వర్గాల చెంతకు చేరుస్తూ, ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసే వారికి ప్రజలు చిరస్థాయిగా గుర్తించుకుంటారన్నారు. నియోజకవర్గంలో ప్రతి నాయకుడు, కార్యకర్త పార్టీ గెలుపు కోసం సర్వశక్తుల కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల పార్టీల సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వృద్ధులను గౌరవించుకోవాలి

**తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు ఆగస్టు 21**

వృద్ధులను ప్రతీ ఒక్కరు గౌరవించాలని, వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ధరావత్ విమల తెలిపారు. ప్రపంచ వయోవృద్ధుల



దినోత్సవాన్ని పురస్కరించుకొని ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలోని దుబ్బ తండాలో వృద్ధులను సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వయో వృద్ధుల విజ్ఞానం, వారి అనుభవం నేటి తరానికి మార్గదర్శకమన్నారు. వారు ఎలాంటి ఒత్తిడికి లోనవకుండా కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. వృద్ధాప్యంలో వయోవృద్ధులకు చేయూత అందిస్తూ వారు ఆనందంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత కుటుంబసభ్యులపై ఉందన్నారు. ఈ విషయంలో వయోవృద్ధులకు ఏమైనా ఇబ్బందులకు గురి చేస్తే సీనియర్ సిటిజన్ యాక్ట్ ప్రకారంగా చర్యలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, తండావాసులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గా రంగు రాములు గౌడ్

**పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు ఆగస్టు 21**



భారతీయ జనతాపార్టీ (బీజేపీ) జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు గా వడ్డమండలంలోని బొమ్మకల్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు రంగు రాములు ను నియామకం చేసినట్లు జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ గారు తెలిపారు. బీజేపి సంస్థాగత నిర్మాణం లో భాగంగా ఈరోజు జిల్లా కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ గారు ప్రకటించారు. ఈసందర్భంగా రంగు రాములు గౌడ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా బీజేపీ పార్టీ పటిష్టత కోసం నిస్వార్థంగా చేస్తున్న సేవ సేవను గుర్తించి బీజేపీ అధిష్టానం తనకు జిల్లా ఉపాధ్యక్షుడు గా అవకాశం ఇచ్చారు అని, పార్టీ పటిష్టత కోసం క్షేత్ర స్థాయిలో పర్యటించి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపి రానున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి కృషి చేసి భాద్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు గార్కి, జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ గార్కి, ఆరుట్ల ధశమంత్ రెడ్డి గార్కి, కేవీఎల్ఎన్ రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి గార్కి, శివరాజ్ యాదవ్ గారలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి

**తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు ఆగస్టు 21**



ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని సిపిఐ ఎమ్ ఎల్ న్యూ డెమొక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు, మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్నలు అన్నారు.

ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈనెల 24న హనుమకొండలో నిర్వహించే బహిరంగ సభ పోస్టర్లను గురువారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతిభవనంలో వామపక్ష పార్టీల నాయకులు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత సంవత్సర కాలంగా మధ్య భారత అడవుల్లో భారత ప్రభుత్వం ఆపరేషన్ కగారు పేరుతో హత్యాకాండలను కొనసాగిస్తుందన్నారు. శాంతి చర్చలకు మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని పదే పదే కోరిందని , ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని, మావోలతో చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.

ఛత్తీస్‌గఢ్- తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసీ గిరిజనులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయానక వాతావరణంలో మగ్గిపోతున్నారన్నారు. ఆదివాసీలను అంతంచేసే హంతక విధానాన్ని విడనాడాలని కోరారు. ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత న్యాయ విచారణ జరిపించాలన్నారు. ఈ నరమేధాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు. హనుమకొండలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఓమ బిక్షపతి, వల్లపు సాయిలు, నరసింహ చారి, నాయకులు ఉడుగుల రాములు, మల్లయ్య, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి ఆరుగురు వ్యక్తులు బలి

**-బాధిత కుటుంబానికి కోటి పరిహారం ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి**

**-యాదవ జర్నలిస్టు సంఘం రాష్ట్ర కన్వీనర్ మేకల కృష్ణ యాదవ్**




వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

రామంతపూర్ గోకుల్ నగర్ లో ఈనెల 17న శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా నిర్వహించిన శోభాయాత్రలో కరెంట్ షాక్ కొట్టి ఆరుగురు వ్యక్తులు దుర్మరణం చెందడం విద్యుత్ శాఖ నిర్లక్ష్యమే కారణమని యాదవ జర్నలిస్టు సంఘం రాష్ట్ర కన్వీనర్ మేకల కృష్ణ యాదవ్ ఆరోపించారు. గురువారం రామంతపూర్ యాదవ సంఘం భవనంలో బాధిత కుటుంబాలతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో తమ వారు ప్రాణాలు కోల్పోవడానికి కారణమైన విద్యుత్ శాఖ అధికారులపై హత్యాయత్నం కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. తమ కుటుంబాలకు జీవనాధారమైన పెద్ద దిక్కును కోల్పోతే కనీస భరోసా కూడా ప్రభుత్వ పెద్దలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో కరెంట్ షాక్ కొట్టి చనిపోయిన బాధిత కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా తోపాటు ఒక్క కుటుంబంలో ఒకరికి అర్హతను బట్టి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని అఖిల భారత యాదవ మహాసభ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మైకోల్ మహేందర్ యాదవ్ డిమాండ్ చేశారు. స్థానిక విద్యుత్ శాఖ ఏఈ,ఆ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ తోపాటు సంబంధిత మంత్రిపైన కేసులు నమోదు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ప్రభుత్వం దిగి వచ్చి బాధిత కుటుంబాలకు కోటి రూపాయల ఆర్థిక భరోసాతో పాటు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చేంత వరకు వదిలి పెట్టేది లేదని అఖిల భారత యాదవ మహాసభ గ్రేటర్ హైదరాబాద్ మాజీ అధ్యక్షుడు పాండు యాదవ్ అన్నారు. త్వరలో జరగబోయే సభలో వివిధ సామాజిక వర్గాలతో కలిసి ఉద్యమ కార్యాచరణలను ప్రకటిస్తామని చెప్పారు. విద్యుత్ షాక్ తో అనేకమంది చనిపోతుంటే అధికారులు ప్రభుత్వము నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం దుర్మార్గమని అన్నారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగా ఆరుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోతే కనీసం బాధిత కుటుంబాలను పరామర్శించే సమయము ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ పెద్దలకు లేదా అని ప్రశ్నించారు. బాధిత కుటుంబాలకు కోటి రూపాయల ఆర్థిక సాయంతో పాటు ప్రభుత్వ ఉద్యోగం కల్పించేంతవరకు అన్ని వర్గాలు పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున న్యాయపోరాటం చేస్తామని జాంబాబు యాదవ సంఘం ట్రస్ట్ చైర్మన్ నందకిషోర్ యాదవ్ ప్రకటించారు. బాధిత కుటుంబాలకు 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇచ్చి చేతులు దులుపుకోవాలని చూస్తే ఊరుకునేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగా తమ పెద్దదిక్కును కోల్పోయి రోడ్డున పడిన కుటుంబాలను ఇప్పటిదాకా ఏ ఒక్క మంత్రి పరామర్శించకపోవడం సిగ్గుచేటని ఆయన ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబాలకు భరోసా కల్పించకపోతే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని రామంతపూర్ యాదవ సంఘం మాజీ అధ్యక్షుడు సర్వ బాబు యాదవ్ అన్నారు. త్వరలో రామంతపూర్ యాదవ సంఘం భవనంలో నిర్వహించే సభకు గ్రేటర్ హైదరాబాద్ లోని యాదవులంతా కదిలి రావాలని బాబన్న విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో యాదవ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర కన్వీనర్ మేకల కృష్ణ యాదవ్ తో పాటు వివిధ సామాజిక వర్గాలకు చెందిన సంఘం నాయకులు పాల్గొన్నారు.



# రౌడీ షీటర్లు తమ నడవడికను మార్చుకోండి

**-జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

రౌడీ షీటర్లు తమ నడవడికను మార్చుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, గణేష్ పండగ, ఇతర శుభకార్యాల దృష్ట్యా గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో వారికి అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా 122 మంది రౌడీ షీటర్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. నిత్యం రౌడీ ఇజం చేస్తూ డబ్బులు వసూలు చేయడం పదే పదే ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే వారిపై పోలీసు శాఖ ప్రత్యేక నిఘా పెడుతోందని హెచ్చరించారు. నేరస్తులు చట్టం నుండి తప్పించుకోవడం సాధ్యం కాదని సరైన ఆలోచన విధానంతో ముందుకు సాగాలని కోరారు. నేరం చేస్తే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో దోషులను త్వరితగతిన పట్టుకుని శిక్షిస్తామని చెప్పారు. రౌడీ షీటర్లు పద్ధతులు మార్చుకోకుండా మరిన్ని నేరాలకు పాల్పడితే ప్రివెంటివ్ డిటెయిల్స్ యాక్ట్ మోదు చేస్తామని హెచ్చరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, వినాయక చవితి, పండగలు వంటి ప్రత్యేక కార్యక్రమాలలో రౌడీ షీటర్లు ఎలాంటి మతపరమైన గొడవలు, అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డిఎస్పీ వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పీ ఉమామహేశ్వర రావు, డిసిఆర్బి ఎస్ఐ తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హామీల వైఫల్యంపై బీజేపీ పాదయాత్ర

**-కడుకుంట్ల, పెద్దగూడెం రహదారి పనులు పూర్తి చేయాలి**

**-బిజెపి జిల్లా అధ్యక్షులు నారాయణ**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:




రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీల వైఫల్యంపై బిజెపి పాదయాత్ర చేపట్టింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఆదేశాల మేరకు గురువారం బిజెపి జిల్లా అధ్యక్షులు నారాయణ ఆధ్వర్యంలో జాతీయ రహదారి 44 నుంచి కడుకుంట్ల వయా పెద్ద గూడెం వరకు బీటీ రోడ్డు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గత మూడేళ్ల క్రితం రోడ్డు పనులకు నిధులు మంజూరైనప్పటికీ పనులు చేపట్టకపోవడం పై వారు ప్రభుత్వ పనితీరును ఎండగట్టారు. పాదయాత్రలో భాగంగా సంబంధిత కాంట్రాక్టర్ కు ఫోన్ చేసి అడిగితే చేసిన పనులకే బిల్లులు కావడం లేదంటూ కాంట్రాక్టర్ ఆ సహనం వ్యక్తం చేసినట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు నారాయణ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు అమలు కాని 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని ప్రభుత్వం ఇచ్చిన పలు హామీలపై వెంటనే చర్యలు చేపట్టాలంటే కలెక్టరేట్ కార్యాలయ పరిపాలన అధికారికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పురుషోత్తం రెడ్డి లోక్నాథ్ రెడ్డి రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి పెద్ది రాజు శ్రీనివాస్ గౌడ్ బండారు కుమారస్వామి గొర్ల బాబురావు పి బాలరాజు వెంకటేష్ యాదవ్ ధ్యారపోగు సుబ్రహ్మణ్యం సంద వెంకటేష్ వాకిటి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# గడువులోగా ధాన్యం డెలివరీ పూర్తి చేయాలి

**-అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



ఖరీఫ్ 2024-25 సీజన్కు సంబంధించిన సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) డెలివరీలను గడువులోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ కీమ్యా నాయక్ ఆదేశించారు. గురువారం పానగల్ మండలంలోని మేహరూన్, మల్లికార్జున రైస్ మిల్లులను ఆయన తనిఖీ చేసి, ధాన్యం నిల్వలు, ప్రాసెసింగ్ వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని నిర్ణీత గడువులోగా మిల్లింగ్ చేసి, బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగించాలని సూచించారు. డెలివరీలో జాప్యం జరిగితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. రైస్ మిల్లు యజమానులు సహకరించి, త్వరగా బియ్యాన్ని పౌరసరఫరాల సంస్థకు అందించాలని కోరారు. పౌరసరఫరాల శాఖ డీఎం జగన్ మోహన్, డీసీఎస్ఓ కాశీ విశ్వనాథ్, తహసీల్దార్ సత్యనారాయణ రెడ్డి, తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఇస్రో శాస్త్రవేత్త సుధీర్ కు మాజీ ఎంపీ రావుల అభినందనలు

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



వనపర్తి పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ పెండెం నాగన్న యాదవ్ కుమారుడు సుధీర్ యాదవ్ ఇస్రో శాస్త్రవేత్తగా ఎంపికయ్యాడు. ఈ మేరకు మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర రెడ్డి గురువారం సుధీర్ యాదవ్ కు ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. ఇస్రో శాస్త్రవేత్తగా వనపర్తికి మంచి గుర్తింపు తేవాలని ఆకాంక్షించారు.

# అంగరంగ వైభవంగా శివాలయ 15 వ వార్షిక మహోత్సవం

సంగారెడ్డి జిల్లా ఫోకస్ న్యూస్ ఆగస్టు 21



సదాశివపేట పట్టణంలోని కోహీర్ గౌని లోని శ్రీ శివాలయం 15 వ వార్షిక మహోత్సవంలో భాగంగా ఉదయము స్వామి వారి సుప్రభాత సేవ తదుపరి మహాగణపతి మహాగౌరీ స్వస్తి పుణ్యాహవాచనం ఆవాహిత మంటపదేవత, రుద్ర స్వాకార హవనము,రుద్రాభిషేకము తదుపరి ఈ సంవత్సరము ప్రప్రథమంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవము అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు దేవాలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. దేవాలయం నిర్మించి 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంలో ఈ సంవత్సరము విశేషంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని భక్తులు తమ సంతోషాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు దేవాలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొని ఆదిదంపతుల ఆశీస్సులు పొంది మహా ప్రసాదం స్వీకరించారు.

# మొబైల్ షోరూమ్ ప్రారంభించిన టీజీఐఐసీ నిర్మల జగ్గారెడ్డి

సంగారెడ్డి జిల్లా ఫోకస్ న్యూస్ ఆగస్టు 21




సదాశివపేట పట్టణంలో టీజీ ఆర్టీసీ బస్ స్టాప్ ఎదురుగా మొబైల్ షోరూమ్ దినేష్ దీలీప్ ఆధ్వర్యంలో షోరూమ్ ను ఏర్పాటు చేయడం జరిగింది. టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి ఎన్నుకున్నట్లయితే ప్రభుత్వం చేయూతనివ్వడం జరుగుతుందన్నారు. అన్ని విధాలుగా ప్రభుత్వం యువతకు అండగా ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో వాదోని చంద్రశేఖర్, చిరు, పట్నం సుభాష్, శరత్ చంద్ర, గుండు రవి, రాయపాడ్ రమేష్, శంకర్ గౌడ్ , బిట్ల ప్రేమ్ కుమార్, రఘు, తుకారం తదితరులు పాల్గొన్నారు.

